క్లుప్తంగా

భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగురవేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై గులాబి జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంగళవారం కొండమడుగులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 16న భువనగిరిలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నా రు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జె డ్పీటీసీ ప్రణీతాపింగళిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కా ర్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా వినోద్‌నాయక్

తుర్కపల్లి: యాదాద్రిభువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండలం మోతీరాంతండా గ్రామానికి చెందిన భానోత్ వినోద్‌నాయక్‌ను నియమిస్తూ మంగళవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేశ్ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిరంజీవి

భువనగిరి రూరల్ : మండలంలోని ఆకుతోట బావి గ్రామానికి కేతావత్ చిరంజీవి ని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ మంగళవారం కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రాంజీ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్

భువనగిరిరూరల్: : కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా భూక్యా రమేష్ నాయక్‌ను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేందర్

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన వంగపల్లి మహేందర్‌ను నియమిస్తూ మంగళవారం డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్‌గౌడ్, గంగపురం మల్లేష్, కొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, తండ రంగయ్యగౌడ్, వంగాల మల్లేష్‌గౌడ్, కొల్లూరి మహేందర్, సుబ్రమణ్యం, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : సింగిల్‌విండోలో నూతన సభ్యత్వానికి రైతుల వద్ద రూ.3,350ల రుసుం వసూలు చేస్తుండడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. గతంలో మాదగిరిగానే రుసుం వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, కిసాన్‌మోర్చా పట్టణ అధ్యక్షుడు బండారు మహేందర్‌రెడ్డి, అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సప్పిడి లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కట్ట కృష్ణ, పర్నె శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

సంస్థాన్ నారాయణపురం: గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలో అనర్హులను ఎంపిక చేశారని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

రాజాపేట : మండలంలోని జాల, పాముకుంట గ్రామాల్లో నూతన వరివంగడాలను పండించిన రైతులు పంట పొలాలను మంగళవారం ఏరువాక శాస్త్రవేత్త మధుశేఖర్ పరిశీలించారు. పాముకుంటలో ఎంపీటీసీ ఎడ్ల నరేష్‌రెడ్డి, గందేటి పాల్‌రెడ్డిలు చౌడు నేలలో సాగు చేసిన నూతన వరివంగడం రకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు నారాయణ, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకు పోటెత్తిన ధాన్యం

- ఇంకా ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- ప్రైవేటు వ్యాపారులకు అమ్మి నష్టపోతున్న అన్నదాతలు

భూదాన్‌పోచంపల్లి : పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం భారీగా తరలివస్తుంది. మండల వ్యాప్తంగా ఈ సీజన్‌లో 26వేల ఎకరాలలో వరిసాగు చేశారు. రైతులు గత 10 రోజులుగా వరికోత యంత్రాలతో వరి కోతలను ప్రారంభించి ధాన్యాన్ని ట్రాక్టర్‌లలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్ముతున్నారు. ప్రభుత్వం ప్రక టించిన మద్దతు ధరకన్నా రూ.500 నుంచి రూ.600 వరకు తక్కువకు వ్యాపారులు కొనుగోలు చేస్తుండడంతో అన్నదాతలు నష్టపోతున్నారు.



పోచంపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం రాశులు

మండలంలో 30 ధాన్యం కేంద్రాలు...

జిల్లాలోనే అత్యధికంగా భూదాన్‌పోచంపల్లి మండలంలో ప్రతి సీజన్‌లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో 15, జూలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 8, ఐకేపీ ఆధ్వర్యంలో 7 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పోచంపల్లి పీఏసీఎస్ పరిధిలో పోచంపల్లి, సీతావానిగూడెం, నారాయణగిరి, మద్దివానిగూడెం, ముక్తాపూర్, రేవనపల్లి, ఇంద్రియాల, దంతూర్, భీమనపల్లి,



రేవనపల్లి కొనుగోలు కేంద్రంలో..

దోతిగూడెం, రేగులకుంట, శివారెడ్డిగూడెం, జిబ్లక్‌పల్లి, అంతమ్మగూడెం, గౌస్‌కొండలో ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా జూలూరు పీఏసీఎస్ పరిధిలో జూలూరు, అలీనగర్, పెద్దగూడెం, జగత్‌పల్లి, పిలాయిపల్లి, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, మామిళ్లగూడెం, ఐకేపీ పరిధిలో సల్లోనిగూడెం, వంకమామిడి, కనుముకుల, మెహర్‌నగర్, పెద్దగూడెం, శివారెడ్డిగూడెం, రాంలింగంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

కొనుగోలు కేంద్రానికి 70 బస్తాల ధాన్యం తెచ్చి వారం రోజులైంది. ప్రతిరోజు ధాన్యం ఎండబెడుతూ, తూర్పారపడుతున్నాం. ఇప్పటికే కూలీలకు రూ.6వేల వరకు ఖర్చు వచ్చింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కాంటా చేయాలని అధికారులను కోరుతున్నాం.

– వంగూరి రాములు, రైతు, భూదాన్‌పోచంపల్లి



ఇంకా ఉత్తర్వులు రాలేదు.

పోచంపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఈ సారి కూడా 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఆయా కేంద్రాలకు రైతులు ధాన్యం తీసు కొచ్చి పోస్తున్నారు. అయితే కొనుగోళ్లను ప్రారంభించేందుకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. మిల్లుల అలాట్‌మెంట్ కూడా కాలేదు. ఉత్తర్వులు రాగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం.

– సద్దిపల్లి బాల్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ, భూదాన్‌పోచంపల్లి

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

అత్మకూరు(ఎం): ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆడెపు అండాలు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోడ్ కట్టుదిట్టంగా అమలు చేయడానికి కృషి చేయాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికల సమయంలో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, షామీర్, జయంత్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం, మెహర్‌నగర్, భీమనపల్లి, కనుముకుల, జిబ్లక్‌పల్లి, శివారెడ్డిగూడెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ వీరాభాయి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, స్విచ్ బోర్డులు, తాగునీరు, టాయిలెట్లు, దివ్యాంగుల కోసం ర్యాంపులు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయా కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని వసతులను కల్పించనున్నట్లు



మాట్లాడుతున్న ఆడెపు అండాలు

తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీ వాల్‌పోస్టర్లు, వాల్‌రైటింగ్‌ను తొలగిస్తున్నామని చెప్పారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఈమె వెంట ఆర్ఐ వెంకట్‌రెడ్డి, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

రామన్నపేట : ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలని తహసీల్దార్ లాల్‌బహదూర్ ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వివిధ రాజకీయపార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, వాల్‌రైటింగ్‌ను తొలగించారు. వాహనాలకు అంటించిన స్టిక్కర్లు, జెండాలను తీసివేశారు. వారివెంట ఎంపీపీ అంజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి ఖదీర్ తదితరులు ఉన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు కృషిచేయాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దుర్గం జంగయ్య, దుర్గం నర్సింహ, కొండల్, లక్ష్మణ్, శ్రీశైలం, వెంకటేశ్, శివ, సాయికిరణ్, రవి, మోహన్‌రెడ్డిలు మంగళవారం ఎంపీపీ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, ఉపసర్పంచ్ దుర్గం మాధురి మశ్చేందర్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గం రాజు, నూకల అశోక్, దుర్గం శ్రీశైలం, దుర్గం కృష్ణ, శివకుమార్, ఆనంద్ చారి, కొండల్, మహేందర్, శ్రీను, నరేశ్, శేఖర్, రాఘవేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి సన్మానం

వలిగొండ : మత్స్యాది వేములకొండ ఆరూర్ మండలం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని మంగళవారం పలువురు నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, చిట్టెడి వెంకట్రామ్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, కీసర్ల సతి రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, శివరాత్రి శ్రీను, చెరుకు శివయ్య, కావటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలి

సంస్థాన్ నారాయణపురం: అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య సూచించారు. మండలంలోని జనగాం గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నే ఇంద్రసేనారెడ్డి, ఎదుటి తిరుమల్లేష్, గడ్డం రాములమ్మ, పెంటయ్య, ముత్యాలు, రజిత, నరేష్, యేసు, అంజయ్య, భాస్కర్‌రెడ్డి, తండ శ్రీను పాల్గొన్నారు.

ఈ కేవైసీ చేసుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న పద్మజ

ఆలేరురూరల్ : రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని మార్కెట్ సెక్రెటరీ పద్మజ అన్నారు. మంగళవారం స్థానిక రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వేలి ముద్రల విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ చేసుకోవాలన్నారు. ఆదార్ లేని పక్షంలో ఇతర డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పాన్‌కార్డు, ఏదైన గుర్తింపు కార్డును తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఏఓ పద్మజ, ఏఈఓ రాకేష్, రైతులు శ్రీరాములు, సంపత్, వెంకటేష్, నర్సింహులు, బాలయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

యాదగిరిగుట్ట: ఎన్నికల కోడ్ నేపథ్యంలో యాదగిరిగుట్ట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. మంగళవారం పట్టణ శివారులోని గుండ్లపల్లి సమీపంలో కార్లు, ద్విచక్ర వాహనాలను ఎస్ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు.



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మోటకొండూర్: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై తేజం రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రఘురాంరెడ్డి, ఏఎస్సై దేవేందర్, కానిస్టేబుల్ వినోద్, ఉపాధ్యాయులు భూమండ్ల సత్యనారాయణ, కొరటికంటి వినోద్ కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

వేములకొండనే మండలంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న సామ రాంరెడ్డి

వలిగొండ : మత్స్యాద్రి వేములకొండ ఆరూర్ మండలంగా ప్రకటించిన గెజిట్ ను ఉపసంహరించుకుని వేములకొండనే నూతన మండలంగా ప్రకటించాలని వేములకొండ ఎంపీటీసీ సామ రాంరెడ్డి అన్నారు. మంగళవారం వేములకొండ పరిసర గ్రామాల్లోని అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోడ బాలయ్య,ఎలగందుల అంజయ్య, బోడ సుదర్శన్, ఎలగందుల రవీందర్, రసూల్ ,ఆకుల వెంకన్న, కొత్తరాంచంద్రమ్, జనార్దన్ రెడ్డి పలువురు నాయలకులు తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

యాదగిరిగుట్ట: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గుండాల మండలం తుర్కలషాపూర్ నుంచి ఆటో కార్మికులు, వెలమ్మజాల, గంగాపురం నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఉప్పల మల్లయ్య, సురిగల భిక్షపతి, గణేష్, పాండు, ఎల్లయ్య, నర్సింహ, ఉపేందర్, దయాకర్, సోమసాయి, నారమల్లు, భిక్షం, యాదయ్య పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న బీర్ల అయిలయ్య

ఫొటో, వీడియో గ్రాఫర్లకు ప్రమాదబీమా కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి : ఫొటో, వీడియో గ్రాఫర్లకు రూ.5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఫొటో, వీడియోగ్రాఫర్ల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, అసోసియేషన్ మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి దిడ్డికాడి రాము, జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని గణేశ్, తేజ, కుమారస్వామి, చెక్క శ్రీనివాస్, విగ్నేశ్, బాల్‌లింగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీమిడి మాధవరెడ్డి

నూతన కమిటీ ఎన్నిక..

మండల ఫొటో వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భోగ చంద్రశేఖర్, సలహాదారుడిగా దోర్నాల మధు, అధ్యక్షుడిగా గణేశ్, ఉపాధ్యక్షుడిగా సీత శ్రవన్, చెక్క మల్లేశ్, కేమ విష్ణుమూర్తి, ప్రధానకార్యదర్శిగా కృష్ణగౌడ్, కోశాధికారిగా నవీన్, సహాయ కార్యదర్శులుగా వంశీధర్, రాయబండి వెంకటాచారి, నరేశ్‌ను ఎన్నుకున్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంలో విఫలం

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత విఫలమైందని రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేషం విమర్శించారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయారన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు సీఎం కేసీఆర్ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆలేరు ప్రాంతానికి రావాల్సిసిన వంద పడకల ఆస్పత్రి, మెడికల్ కాలేజీని యాదగిరిగుట్టకు తరలించడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ ఎండీ సలీంపాషా, చంద్రశేఖర్, చెక్క వెంకటేష్, జనార్ధన్, బడుగు జహంగీర్, కళ్లెపు అడివయ్య, ఉప్పలయ్య, శ్రీశైలం, నరేష్, బాంబెరవి, ఇక్బాల్, భిక్షపతి, కుమార్, అశోక్, తుంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పసుపునూరి వీరేషం

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న పట్టణకేంద్రంలో జరిగే పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహ రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, నాయకులు గునిగంటి రమేశ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, కె. రఘుమారెడ్డి, పడమటి భూపాల్‌రెడ్డి, దాసర్ల జంగయ్య, కడవేరు వెంకటేశం, కీర్తి సంజీవ, కుక్క కుమార్, జింకల కుమార్, భోగ స్వామి, సుధాకర్, జయసూర్య, కన్నెమొని శంకర్, వెంకటేశం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తడక వెంకటేశం

పలువురికి ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాద జగన్, కందుల జగన్, బందారపు రాములమ్మ ఇటీవల మృతి చెందారు. మంగళవారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన కళ్లెం స్వామి కుటుంబానికి ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మాద శంకర్, జహంగీర్, మహేష్, శంకరయ్య, మల్లయ్య, దుర్గయ్య, నర్సింహ, సత్యనారాయణ, ప్రవీణ్, సతీష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల మైసయ్య మంగళవారం మృతిచెందాడు. గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ. 5వేలు అందజేశారు. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎండీ పోతిలీమ్మ బేగం మృతి చెందగా ఇంజ నరేష్ రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు.



వలిగొండ : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్‌లో చేరిక



జంగ నర్సయ్యకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : ఏఐటీయూసీ అధ్యక్షుడు జంగ నర్సయ్య మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు 'ఉపాధి' పథకాన్ని అనుసంధానం చేయాలి

రామన్నపేట : ఉపాధిహామీ పథకాన్ని ఆయిల్ పామ్ సాగుకు అనుసంధానం చేయాలని రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు కోరారు. మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారిణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీఎస్పీతోనే అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం

ఆలేరురూరల్ : బీఎస్పీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం దళితులను అన్ని రకాలుగా మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గందమల్ల కార్తీక్, చింతకింది సోమరుషి, వెంకటేష్, రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రేక్‌ఫాస్ట్ పథకం పరిశీలన

చండూరు : చండూరు మండలం బంగారిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని డీఈఓ భిక్షపతి మంగళవారం పరిశీలించారు. ఆయన స్వయంగా విద్యార్థులకు టమాట బాత్ టిఫిన్‌ను వడ్డించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పథకం అమలులో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామలింగయ్య, అంగన్‌వాడీ వర్కర్లు ఉన్నారు.

కోతుల దాడిలో చిన్నారికి గాయాలు

భువనగిరి క్రైం: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులపై కోతులు దాడి చేశాయి. కోతుల దాడిలో ఆరేళ్ల చిన్నారికి గాయాలయ్యాయి. రాయగిరిలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు.

'ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలు నమ్మరు'

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలు నమ్మడం లేదని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16వ తేదీ నుంచి సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని తెలియగానే ప్రతిపక్షాల్లో వణుకు పుట్టుకుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రకటించే మ్యానిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ అడ్రస్సులు గల్లంతు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, కో కన్వీనర్లు ఠాగూర్ నవీన్, ఐలేష్ యాదవ్, బైరీ మహేందర్‌గౌడ్, మండల కన్వీనర్లు అన్వర్, యాకూబ్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బింగి గణేష్, ప్రశాంత్, భరత్, జూకంటి శ్రీకాంత్, సాయి, విజయ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక..

ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా నూతన కమిటీని గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రకటించారు. కన్వీనర్‌గా నల్ల శ్రీకాంత్, కో కన్వీనర్లుగా బైరి మహేందర్‌గౌడ్, మలిపెద్ది విక్రమ్‌రెడ్డి, మల్ల లోకేష్, ఠాగూర్ నవీన్, గవ్వల భాస్కర్, ఉడుతల భరత్, లోడే రాజు, ఆలేటి నర్సింహ, రాసామల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శులుగా వంగురి అనిల్, ధారవత్ ప్రవీణ్‌నాయక్, ఎండీ అలీ, చెన్నోజు నరహరిచారి, కటకం బాల్‌రాజు, మిట్టపల్లి పాండు, సంపత్ నవీన్‌రెడ్డి, గంధమల్ల ఉపేందర్, తాళ్ళపల్లి సాయి, మాటూరి వివేక్, తేజావత్ బాలజీనాయక్‌తో పాటు 12మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

విధులకు హాజరుకావడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

మోత్కూరు: మోత్కూరు తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న కాసోజు రవింద్రాచారి సక్రమంగా విధులకు హాజరుకాకపోయినా, రిజిస్టర్‌లో మాత్రం హాజరైనట్లు సంతకాలు చేస్తున్నాడని పాలడుగు గ్రామానికి చెందిన కొంపల్లి చంద్రమౌళి ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు మంగళవారం ఆయన తెలిపారు. తాను, తన అన్న కొంపెల్లి అంజయ్య పహాని నకలు కోసం దరఖాస్తు చేసుకొని మూడు నెలలు అవుతుందని, ఇంతవరకు ఇవ్వలేదని పేర్కొన్నారు. కార్యాలయంలో విధులు నిర్వహించే రికార్డు అసిస్టెంట్ రవింద్రాచారి ఏ ఒక్క రోజూ సక్రమంగా విధులకు వచ్చిన దాఖలాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. కులం, ఆదాయం, ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దార్ రాంప్రసాద్‌ను వివరణ కోరగా.. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మోత్కూరు : సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మేడ సుష్మ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో ఆరోగ్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్‌గా వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల పట్ల కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కాలనీవాసులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగటి నారాయణకు నివాళి

రామన్నపేట : తొలితరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన ఉద్యమకర్త నాగటి నారాయణ ఆశయ సాధనకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. మంగళవారం నారాయణ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిలువేరు అనిల్‌కుమార్, జానయ్య, విజయ్‌రెడ్డి, భిక్షం, విజయ్ పాల్గొన్నారు.